ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 66 | పేజీలు: 6 | వెల: రూ.3/- | బుధవారం 18 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




### కెనడా చేరుకున్న
## ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జూన్ 17 (ప్రభాత ఉదయం)

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కెనడా చేరుకున్నారు. కెనడాలోని కాల్గరీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. అక్కడ మోదీకి ఘన స్వాగతం లభించింది. 2015 తర్వాత మోదీ కెనడాలో పర్యటించడం ఇదే తొలిసారి. జీ7 సదస్సు కోసం ప్రధాని కెనడా వెళ్లారు. జూన్ 15 నుంచి 17 వరకు కెనడాలో జీ7 దేశాల సదస్సు జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనాల్సిందిగా ప్రధాని ..మిగతా 2లో

### గో సంరక్షణపై
# సీఎం రేవంత్ సమీక్ష

**భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి.. కీలక ఆదేశాలు జారీ**




హైదరాబాద్, జూన్ 17 (ప్రభాత ఉదయం)

తెలంగాణ రాష్ట్రంలో గోవుల సంరక్షణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (జూన్ 17న) సాయంత్రం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన చేయాలని అభిప్రాయపడ్డారు. భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని.. స్థలాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృత్యువాత పడుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సూచించారు. ప్రముఖ దేవస్థానాల ఆధ్వర్యంలో కోడె మొక్కులు చెల్లించే వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ విశ్వ విద్యాలయం సమీపంలో విశాల ప్రదేశాల్లో మొదట గోశాలలు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇక, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో సమర్పించే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల నిర్మాణం ఉండాలని తెలిపారు. అలాగే, గోవుల సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా వెనుకాడదని స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో ..మిగతా 2లో



## ఫోన్ ట్యాపింగ్ క్షమించరాని నేరం

**కెసిఆర్, కేటీఆర్ సిగ్గుతో తల దించుకోవాలి**

**ఫోన్ ట్యాపింగ్ వల్లనే గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడింది**

**ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా హాజరైన టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్**

హైదరాబాద్, జూన్ 17 (ప్రభాత ఉదయం)

గత ప్రభుత్వం తమ ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు అనుమానం రావడంతోనే సీఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా ఆయన తన వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్ చేశారు. రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడం ..మిగతా 2లో



### కర్ణాటకలో 'థగ్‌లైఫ్'
## విడుదల చేయాల్సిందే

**కర్ణాటకలో 'థగ్‌లైఫ్' విడుదలపై సుప్రీంకోర్టు ఆదేశాలు**

**ఒకరోజు సమయం ఇస్తున్నట్లు స్పష్టం చేసిన ధర్మాసనం**

న్యూఢిల్లీ, జూన్ 17 (ప్రభాత ఉదయం)

కమన్‌హాసన్ నటించిన థగ్‌లైఫ్ చిత్రాన్ని కచ్చితంగా విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ..మిగతా 2లో

### ఇజ్రాయెల్ 'మొసాద్' కేంద్ర కార్యాలయంపై
## ఇరాన్ బాంబుల మోత!

**ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ**


**ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్ ప్రధాన కార్యాలయంపై ఇరాన్ బాంబు దాడి**

**గ్లిలాట్‌లోని ఇజ్రాయెల్ సైనిక ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌పైనా క్షిపణి ప్రయోగం**

**మధ్యవర్తుల ద్వారా చర్చలకు సిద్ధమంటూనే దాడులు కొనసాగిస్తున్న ఇరాన్**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కెనడా పర్యటన అర్ధాంతరంగా ముగింపు**


2



### గోదావరి-బనకచర్లపై
## కీలక నిర్ణయం

**నేడు ఎంపిలతో ప్రభుత్వం సమావేశం**

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి**

హైదరాబాద్, జూన్ 17 (ప్రభాత ఉదయం)

గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు ..మిగతా 2లో

## ఇస్రోకు బాంబు బెదిరింపు



**భద్రతా బలగాలు అప్రమత్తం**

**ముమ్మర తనిఖీలు**

**శ్రీహరికోటలోని షార్‌కు బాంబ్ బెదింపు భద్రతా బలగాల హై అలర్ట్!**

అమరావతి, జూన్ 17 (ప్రభాత ఉదయం)

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ వద్ద బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. ఉగ్రవాదులు సముద్ర మార్గం ..మిగతా 2లో



### అమెరికాలో పాక్ ఆర్మీ చీఫ్
## ఆసిమ్ మునీర్‌కు తీవ్ర నిరసన

**వాషింగ్టన్ హొటల్ వద్ద పాకిస్థానీల ఆందోళన, వ్యతిరేక నినాదాలు**

**"ఫెయిల్డ్ మార్షల్" అంటూ మునీర్‌పై విమర్శలు**

**ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్‌కు మునీరే కారణమని పీటీఐ మద్దతుదారుల ఆరోపణ**

**సైనిక సంబంధాల బలోపేతానికి మునీర్ అమెరికా పర్యటన**

2

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి వివేక్

**కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా భేటీ**

హైదరాబాద్, జూన్ 17 (ప్రభాత ఉదయం)

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు వివేక్ వెంకటస్వామి దంపతులు శాలువా కప్పి సత్కరించారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి కేబినెట్‌లో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంతో మంత్రి వివేక్ వెంకటస్వామి ..మిగతా 2లో



### మూడెకరాల రైతులకు
## తొలుత రైతుభరోసా

**1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల**

ఖమ్మం, జూన్ 17 (ప్రభాత ఉదయం)

తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి ..మిగతా 2లో



# ఫోన్ ట్యాపింగ్ క్షమించరాని నేరం

**మొదటి పేజీ తరువాయి...**

హేయమైన చర్య. ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలవంచుకోవాలి. రాజకీయాల్లో భారాస నేతలే ఉండాలనే దురుద్దేశంతో మా ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగే కారణమని తెలుస్తోంది. రేవంత్ రెడ్డితో పాటు నా ఫోన్ కూడా ట్యాప్ చేసి మా కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇదే ఫిర్యాదును గతంలోనూ చేశాను. ఇవాళ వాస్తవాలు బయటకు వచ్చాయి. చట్టానికి వ్యతిరేకంగా అనేకమంది ఫోన్లను ట్యాప్ చేశారు. 2022 నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయి. సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నాయకుల పేర్లు జాబితాలో ఉన్నాయని తెలిసిందన్నారు. 'కుంభం అనిల్ కుమార్ యాదవ్, గాలి అనిల్‌తోపాటు అనేకమంది ఫోన్లు ట్యాప్ అయినట్లు బయటికి వచ్చింది. ఇవన్నీ చూస్తుంటే, నాడు ఏ రకంగా అధికారాన్ని దుర్వినియోగం చేసి దుశ్చర్యకు పాల్పడ్డారో అర్థమవుతోంది. ప్రజాస్వామ్యంలో నిక్కచ్చిగా పనిచేయాల్సిన అధికారులు రాజకీయ నాయకులకు తలొగ్గి అడుగులకు మడుగులొత్తారు. ప్రైవసీ అనేది మా ప్రాథమిక హక్కు దానిని కాలరాశారు. పదవీ విరమణ చేసిన ప్రభాకర్ రావును దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పెట్టారు. నక్సల్స్‌కు సానుభూతిపరులుగా ఉన్నారని మమ్మల్ని ట్యాప్ చేయడం సిగ్గుచేటు. కేటీఆర్ సిగ్గుతో తల దించుకోవాలి. ఆనాడు మా ఫోన్లు ట్యాప్ చేసి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నం చేశారు. దానికి వీరిరు



శిక్షార్హులు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే వీరికి శిక్ష పడాల్సిందే. ఇలాంటి దిగజారుడు పనికి ఒడిగట్టిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా శిక్ష పడాలి. సజావుగా విచారణ జరిపి, రాజకీయ నాయకులు అధికారులైనా బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం' అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో బాధితుల నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే ప్రక్రియను సిట్ మొదలుపెట్టింది. ఇప్పటికే కొంతమంది బాధితుల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన సిట్. తాజాగా ఈ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించి ఆయనకు సమాచారం అందించారు. ఇందులో భాగంగా మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు మహేష్ కుమార్ చేరుకున్నారు. దీంతో జూబ్లీహిల్స్ పీఎస్ ముందు కాంగ్రెస్ కార్యకర్తల హడావిడి నెలకొంది. సిట్ కార్యాలయానికి పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని బయటకు పంపించి వేశారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. కాగా ప్రస్తుతం టీపీసీసీ చీఫ్‌గా వ్యవహరిస్తున్న మహేష్ కుమార్ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఆ సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ప్రణీత్ రావును అరెస్ట్ చేసి ఆయనకు సంబంధించి ఫోన్లను రికవరీ చేసిన సమయంలో అందులోని డేటాను విశ్లేషించగా మహేష్ కుమార్ గౌడ్‌కు చెందిన అంశాలు బయట పడ్డాయి. దీంతో ఆయన ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మహేష్ కుమార్‌ను బాధితుడిగా భావించి ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించారు.

## కర్ణాటకలో 'థగ్‌లైఫ్' విడుదల చేయాల్సిందే

**మొదటి పేజీ తరువాయి...**

ఆదేశించింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవడానికి ఒక రోజు సమయం ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. అల్లరి మూకలు ఘర్షణలకు తెగబడకుండా చర్యలు తీసుకోవాలన్న సుప్రీం, ప్రజలను భయాలకు గురిచేయడం, థియేటర్లను తగలబెడతామన్న హెచ్చరికలను అనుమతించొద్దని హితవుపలికింది. కమల్ హాసన్‌ను కర్ణాటక హైకోర్టు క్షమాపణ అడిగి ఉండకూడదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ వివాదానికి సంబంధించిన అన్ని కేసులను సుప్రీంకు బదిలీ చేయాలని సూచించింది. సీబీఎఫ్‌సీ అనుమతి పొందిన సినిమాలను చట్టప్రకారం ప్రతీ రాష్ట్రంలో విడుదల చేయాల్సిందేనని సుప్రీంకోర్టు తెలిపింది. గతంలో చిత్ర ప్రమోషన్ కార్యక్రమంలో మాట్లాడుతూ కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆ వ్యాఖ్యలపై ఆగ్రహించిన కన్నడిగులు కమల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కర్ణాటక హైకోర్టులో విచారణలు జరగ్గా కమల్ క్షమాపణ చెప్పాలని ధర్మాసనం స్పష్టంచేసింది. దీంతో చిత్రబృందం సుప్రీంను ఆశ్రయించింది. కన్నడ భాషపై కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ కోరుతూ హైకోర్టు ఇటీవల చేసిన వ్యాఖ్యలను కూడా సుప్రీంకోర్టు తీవ్రంగా విమర్శించింది. క్షమాపణ కోరాల్సిన అవసరంలేదని పేర్కొంది. తదుపరి విచారణను ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది. కర్ణాటకలో ఈ సినిమా విడుదల కాకూడదని సవాలు చేస్తూ ఎం. మహేష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. "కన్నడ తమిళం నుంచి పుట్టింది" అని హాసన్ చేసిన వ్యాఖ్యలను హైకోర్టు తీవ్రంగా విమర్శించింది. "ఒకే ఒక క్షమాపణ చెబితే ఈ సమస్యకు పరిష్కారం కావచ్చు" అని వ్యాఖ్యానించింది. చెన్నైలో జరిగిన తన సినిమా ప్రమోషనల్ కార్యక్రమంలో కమల్ హాసన్ చేసిన ఈ వ్యాఖ్య కర్ణాటకలో తీవ్ర నిరసనకు దారితీసింది. కమల్ హాసన్ క్షమాపణలు చెప్పకపోతే ఆ సినిమాను రాష్ట్రంలో విడుదల చేయబోమని కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) ప్రకటించింది.

## ఇజ్రాయెల్ 'మొసాద్' కేంద్ర కార్యాలయంపై ఇరాన్ బాంబుల మోత!

న్యూఢిల్లీ, జూన్ 17 (ప్రభాత ఉదయం)

ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇజ్రాయెల్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుండగా, ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలపై క్షిపణులతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ బాంబులతో దాడి చేసినట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. అత్యంత కచ్చితత్వంతో ఈ దాడి జరిగిందని సదరు మీడియా పేర్కొంది. అంతేకాకుండా, గ్లిలాట్‌లోని ఇజ్రాయెల్ మిలటరీ ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌ను కూడా క్షిపణితో లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్ దాడుల వెనుక మొసాద్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఇరాన్ ఆరోపిస్తోంది. ఇరాన్‌లోని అణు స్థావరాల వివరాలు, కీలక శాస్త్రవేత్తలు, అధికారుల నివాసాల సమాచారాన్ని మొసాద్ ఇజ్రాయెల్‌కు చేరవేసిందని చెబుతున్నారు. ఇరాన్‌లోకి భారీగా డ్రోన్లను తరలించి ఇజ్రాయెల్ చేపట్టిన కోవర్ట్ ఆపరేషన్ వెనుక కూడా మొసాద్ హస్తం ఉందని ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే మొసాద్ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ఈ దాడికి పాల్పడింది. రాత్రి సమయాల్లోనే ఇరాన్ ఈ క్షిపణి దాడులు నిర్వహిస్తోంది. ఒకవైపు దాడులు కొనసాగిస్తూనే, మరోవైపు చర్చలకు సిద్ధంగా ఉన్నామంటూ ఇరాన్ మధ్యవర్తుల ద్వారా ఇజ్రాయెల్, అమెరికాలకు సంకేతాలు పంపుతోంది. అయితే, దాడులను మాత్రం ఆపడం లేదు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఈ యుద్ధ వాతావరణంపై ప్రపంచ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి...**

చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

# అమెరికాలో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు తీవ్ర నిరసన

**మొదటి పేజీ తరువాయి...**

పాకిస్థాన్ ఆర్మీ చీఫ్, 'ఫీల్డ్ మార్షల్' జనరల్ ఆసిమ్ మునీర్ ప్రస్తుతం అమెరికాలో అధికారిక పర్యటనలో ఉండగా, అక్కడ ఆయనకు ఊహించని పరిణామం ఎదురైంది. సొంత దేశానికి చెందిన ప్రజలే ఆయనకు వ్యతిరేకంగా తీవ్ర నిరసనలు తెలుపుతూ, "ఫెయిల్డ్ మార్షల్" అంటూ నినాదాలు చేయడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్నాయి.

ఆదివారం అమెరికా చేరుకున్న ఆసిమ్ మునీర్, వాషింగ్టన్‌లోని ఓ హోటల్‌లో బస చేశారు. ఈ విషయం తెలుసుకున్న పాకిస్థాన్‌కు చెందిన పలువురు వ్యక్తులు పెద్ద సంఖ్యలో హోటల్ వెలుపల గుమిగూడి ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మునీర్ హోటల్ భవనం నుంచి బయటకు వస్తున్న సమయంలో, నిరసనకారులు "ఆసిమ్ మునీర్, నువ్వు పిరికివాడివి, సిగ్గులేనివాడివి, సామూహిక హంతకుడివి, నియంతవి" అంటూ తీవ్ర పదజాలంతో దూషించారు. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యాన్ని ఆసిమ్ మునీర్ ఖూనీ చేస్తున్నారని వారు ఆరోపించారు.

కొంతకాలం క్రితం 'ఆపరేషన్ సిందూర్' అనంతరం ఆసిమ్ మునీర్‌కు పాకిస్థాన్ ప్రభుత్వం 'ఫీల్డ్ మార్షల్'గా పదోన్నతి కల్పించింది. అయితే, దేశంలోని ఒక వర్గం ప్రజలు ఆయనను "ఫీల్డ్ మార్షల్ కాదు ఫెయిల్డ్ మార్షల్" అంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. తాజాగా అమెరికాలో జరిగిన నిరసనల్లోనూ ఇదే నినాదం ప్రముఖంగా వినిపించింది.

ఈ నిరసనల వెనుక మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ మద్దతుదారులు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్, పీటీఐ కార్యకర్తలపై జరుగుతున్న దాడులకు ఆసిమ్ మునీరే కారణమని వారు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. మునీర్ అమెరికా పర్యటన ప్రారంభం కావడానికి ముందే, వాషింగ్టన్‌లోని పాకిస్థాన్ రాయబార కార్యాలయం వెలుపల కూడా పీటీఐ మద్దతుదారులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అమెరికాతో సైనిక, వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఆసిమ్ మునీర్ ఐదు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం వాషింగ్టన్ వెళ్లినట్లు పాకిస్థాన్ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ పర్యటన ఆరంభంలోనే సొంత దేశ ప్రజల నుంచి నిరసనలు ఎదురుకావడం గమనార్హం. కాగా, అమెరికాలోని పాకిస్థానీయుల చేతికి ఆసిమ్ మునీర్ చిక్కారని, ఆయన నియంతృత్వ, దేశద్రోహ, ప్రజా హంతక ముఖం బయటపడిందని నెటిజన్లు వ్యాఖ్యానించారు. నిరసనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతున్నాయి.

## రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి వివేక్

**మొదటి పేజీ తరువాయి...**

ముచ్చటించారు. సీఎం కూడా కాకా వెంకటస్వామితో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో పలు విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. రాష్ట్ర ఏకానవిరీకి అత్యంత కీలకమైన మైనింగ్ శాఖ బాధ్యతలను మంత్రి వివేక్ వెంకటస్వామికి సీఎం రేవంత్ రెడ్డి కేటాయించిన సంగతి తెలిసిందే. గనుల ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు కార్మికుల సంక్షేమం, ఉపాధి, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ లాంటి కీలక బాధ్యతలు ఆయనకు అప్పగించారు. వివేక్‌కు ఉన్న అనుభవం, రాజకీయ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ శాఖలను కేటాయించారు.

## విశాలమైన ప్రదేశాల్లో గోశాలలు

**మొదటి పేజీ తరువాయి...**


గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సీఎంకు అందజేశారు. కాగా, వివిధ రాష్ట్రాల్లోని గోశాల విధానాలను అధ్యయనం చేయడానికి పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఎండోమెంట్స్ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావులతో కూడిన ముగ్గురు అధికారులతో కూడిన కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## మూడెకరాల రైతులకు తొలుత రైతుభరోసా

**మొదటి పేజీ తరువాయి...**

తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడిరచారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.






## ఇస్రోకు బాంబు బెదిరింపు

**మొదటి పేజీ తరువాయి...**

ద్వారా SHAR క్యాంపస్‌లోకి చొరబడినట్లు, బాంబ్ దాడి చేయనున్నట్లు తమిళనాడు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు ఆదివారం అర్ధరాత్రి ఫోన్ కాల్ అందింది. దీంతో శ్రీహరికోటలో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. సోమవారం ఉదయం నుంచి అధికారులు ూనూ= ప్రాంగణంలో తీవ్రమైన సోదాలు నిర్వహించారు. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం, స్థానిక పోలీసుల బృందాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా జల్లెడ పట్టాయి. తీరప్రాంత భద్రతా దళాలు సమీపంలోని సముద్ర మార్గాల్లో కూడా సోదాలు నిర్వహించాయి. అనేక గంటల తనిఖీల తర్వాత ఈ బాంబు బెదిరింపు ఒక బూటకమని అధికారులు నిర్ధారించారు. ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా ఈ బెదిరింపు కాల్ ఆకతాయిల పని అయి ఉండవచ్చని భద్రతా సంస్థలు తెలిపాయి. అయినప్పటికీ అధికారులు సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. SHAR మొదటి, రెండవ గేట్ల వద్ద భద్రతను బలోపేతం చేశారు. చుట్టుపక్కల గ్రామాలలో నిఘా పెరిగింది. సమీపంలోని అన్ని సున్నితమైన ప్రదేశాలలో భద్రతా దళాల మోహరింపును పెంచారు. ఇటీవల భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రముఖ దేవాలయాలు, పర్యాటక ప్రాంతాల్లో భద్రతను బలపరిచారు. అలాగే పోర్టులు, విమానాశ్రయాలపై కూడా ఉగ్ర దాడులు జరిగే అవకాశముందన్న సమాచారంతో అక్కడి భద్రతను కూడా గణనీయంగా పెంచారు. ఈ సమయంలో అంతరిక్ష కార్యకలాపాలలో వరుస విజయాలు సాధిస్తున్న ఇస్రో షార్‌పై బాంబు బెదింపు కాల్ రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏజెన్సీలు ఇప్పుడు ఆ కాల్ ఎక్కడ నుంచి వచ్చింది, ఎవరు చేశారు అనే దానిపై దర్యాప్తు చేస్తున్నాయి. ప్రభుత్వ వర్గాల ప్రకారం ఇది కేవలం బూటకం అయి ఉండొచ్చు. కానీ దేశ అంతరిక్ష ఆస్తుల భద్రత దృష్ట్యా దీనిని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇస్రో ప్రధాన కేంద్రాలలో ఒకటి. ఇది రిమోట్ సెన్సింగ్, కమ్యూనికేషన్, నావిగేషన్, శాస్త్రీయ ప్రయోజనాల కోసం విభిన్న ప్రయోగ వాహనం/ఉపగ్రహ కార్యకలాపాలను నిర్వహించడానికి జాతీయ, అంతర్జాతీయ వినియోగదారులకు ప్రపంచ స్థాయి ప్రయోగ మౌలిక సదుపాయాలను అందిస్తుంది. ఇది నేడు ప్రపంచంలోని అంతరిక్ష కేంద్రాలలో అత్యంత ప్రసిద్ధ పేర్లలో ఒకటి.

## కెనడా చేరుకున్న ప్రధాని మోదీ

**మొదటి పేజీ తరువాయి...**

మోదీకి కెనడా నుంచి గతవారం ఆహ్వానం అందింది. ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ.. మోదీకి ఫోన్ చేసి సదస్సుకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఆయన ఆహ్వానం మేరకు ప్రధాని కెనడా వెళ్లారు. జీ7 సదస్సులో పాల్గొననున్నారు. భారత్-కెనడా మధ్య నెలకొన్న విభేదాల కారణంగా జీ 7 సమ్మిట్‌కు ప్రధాని మోదీ దూరంగా ఉంటారన్న ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, ఈ సదస్సులో పాల్గొనాలని ప్రధాని నిర్ణయించుకున్నట్లు ఇటీవలే ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ సదస్సులో ఇరాన్-ఇజ్రాయెల్ వివాదంపై ప్రధాని చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. చర్చల ద్వారా ప్రస్తుత వివాదానికి పరిష్కారం చూపాలని మోదీ కోరనున్నట్లు సమాచారం. అంతేకాదు ఇటీవలే పాక్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ప్రపంచ నాయకులతో ప్రధాని చర్చించనున్నట్లు తెలిసింది.

**జీ7 అంటే**

అత్యంత అధునాతన, పారిశ్రామికీకరణ చెందిన ఆర్థిక వ్యవస్థలు కలిగిన ఏడు దేశాల కూటమి. అమెరికా కెనడా, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, ఇటలీ, జపాన్ సభ్యదేశాలు. జీ7 అనే పేరు సభ్య దేశాల సంఖ్యని సూచిస్తుంది. ఇందులో భారత్ సభ్యదేశం కాకపోయినా.. ఏటా ఈ సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందుతోంది.

## భాషల ఆధారంగా భారతదేశం విడిపోవడాన్ని భరించలేం

**ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్**

న్యూఢిల్లీ, జూన్ 17 (ప్రభాత ఉదయం)

ప్రపంచంలోనే అత్యంత ఉత్కృష్టమైన భారత దేశాన్ని భాషల ఆధారంగా విడదీయడాన్ని భరించ లేమని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అన్నారు. దేశ భవిష్యత్తు, శ్రేయస్సును పరిగణనలోకి తీసుకుని ఈ భయంకరమైన 'తుఫాన్'ను అధిగమించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు జాతీయ విద్యా విధానం 2020ని అమలు చేయాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఎందుకంటే ఇది విద్యారంగంలో ఒక 'గేమ్ ఛేంజర్' అవుతుందని, దేశాభివృద్ధిని మరింతగా పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఎందుకు ఇతర భాషలంటే వ్యతిరేకత

పుదుచ్చేరి విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా ఉన్న జగదీప్ ధన్‌ఖడ్ ఎవరి పేరు చెప్పకుండా పరోక్ష విమర్శలు చేశారు. దేశంలో కొంత మందికి ఇతర భాషలు అంటే వ్యతిరేకత ఉందని విచారం వ్యక్తం చేశారు.

"గత దశాబ్ధకాలంలో జరిగిన అసాధారణ అభివృద్ధి ఫలితంగా భారత్ ప్రపంచంలోనే అత్యంత ఆకాంక్షాత్మక దేశంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశాన్ని భాష పేరిట ఎలా విభజించగలుగుతాం" అని ఆయన ప్రశ్నించారు.

ఇండియా గ్రేట్

ప్రపంచంలో ఏ దేశంలో కూడా భారత్‌లో ఉన్నన్ని భాషలు లేవు. సంస్కృతానికి ప్రపంచ ప్రాముఖ్యత ఉంది. మన దేశంలో పాలీ, ప్రాకృతం, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, బెంగాలీ, అస్సామీ అనే 11 శాస్త్రీయ భాషలు ఉన్నాయి.

"పార్లమెంట్‌లో సభ్యులు 22 భాషల్లో ప్రసంగించడానికి అనుమతిస్తారు. మన భాషలు దేశ సమగ్రతను సూచిస్తాయి. సనాతన ధర్మం ఒకే ఉన్నత లక్ష్యం కోసం కలిసి పనిచేయడానికి బోధిస్తుంది" అని జగదీప్ ధన్‌ఖడ్ అన్నారు. 'మన దేశ గమ్యస్థానాన్ని చూడండి. భవిష్యత్‌ను పరిగణనలోకి తీసుకోండి. భాషల పేరిట దేశాన్ని విడదీయాలనే వాదనను అధిగమించండి' అని ఆయన కోరారు.

నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని, ఇది ఒక గేమ్ ఛేంజర్ అవుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు. 'జాతీయ విద్యావిధానం ప్రపంచంలోనే అత్యుత్తమ విధానం. ఇది విద్యార్థులు తమ ప్రతిభను, సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి, ఒకటి కంటే ఎక్కువ కోర్సులు నేర్చుకోవడానికి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది' అని ఆయన అన్నారు. రాజ్యాంగ నిర్మాతలు భాషల విషయంలో రాజకీయ ఘర్షణలు అవసరం లేకుండా విధానాన్ని రూపొందించారు. ఇందులో ఎలాంటి గందరగోళం లేదని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.

# వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్లతో
# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**అసైన్డ్ భూమి సాగు చేసుకుంటున్నా దళిత గిరిజన రైతులు స్కూల్, ప్రభుత్వ కార్యాలయాల కోసం భూమి ఇవ్వడానికి ముందుకు రావడం చాలా సంతోషకరం**

**118 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మున్సిఫ్ కోర్టు, సబ్ జైలు, సబ్ డివిజన్ కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే**

**వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని గువ్వల బోడుకు చెందిన ప్రభుత్వ భూమిని మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో తో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**



వరంగల్ జూన్ 17 ( ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గానికి ప్రతిష్టాత్మక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడంతో వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని గువ్వల బోడు కి చెందిన ప్రభుత్వ భూములను మంగళవారం ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలతో కలిసి ఇంటిగ్రేటెడ్ స్కూల్, మున్సిఫ్ కోర్టు, సబ్ జైలు, సబ్ డివిజన్ కోసం అనువైన స్థలాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలన చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, మున్సిఫ్ కోర్టు, సబ్ జైలు, సబ్ డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలకు స్థల పరిశీలనకు ఎమ్మెల్యే నాగరాజు రావడం పట్ల గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఎంతోమంది ఎమ్మెల్యేలు ఈ నియోజకవర్గానికి పరిపాలన చేసినప్పటికీ వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఏ రోజు పట్టించుకున్న పాపాన పోలేదని, నియోజకవర్గంలో అనువైన స్థలం లేదని దాటవేసి ప్రభుత్వ విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించుకొని పోయారు. దీంతో నియోజకవర్గ అభివృద్ధి కుంటపడిపోయిందని ఎమ్మెల్యే అన్నారు. నేను నాయకుడిని కాదు సేవకుని అని మరొకసారి నిరూపించుకోవడానికి సమయం ఆసన్నమైందని వర్ధన్నపేట పట్టణ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కల ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్, ద్వారా నిజం కానుండటంతో వారి ఆనందానికి అవధులు లేవన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే నాగరాజుకు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా విద్యా రంగానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. మా పిల్లల భవిష్యత్తుకు ఇది ఒక గొప్ప బహుమతి అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇక్కడే వస్తుందని తెలిసి చాలా సంతోషంగా ఉన్నట్లు పట్టణ ప్రజలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కు పట్టణ, మండల పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకోవడం కోసం వర్ధన్నపేట పట్టణ ప్రాంతంలో యంగ్ ఇండియా స్కూల్ , మున్సిఫ్ కోర్టు, సబ్ డివిజన్, సబ్ జైలు పలు ప్రభుత్వ కార్యాలయాలు తీసుకురావడం కోసం కృషి చేస్తున్నానన్నారు. స్థానిక దళిత, గిరిజన రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు రావడం చాలా సంతోషకరం వారందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు అని ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. గువ్వల బోడు ప్రాంతం పాఠశాల నిర్మాణానికి అత్యంత అనుకూలంగా ఉ ందని, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలకు చేరుకోవచ్చని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమై, పాఠశాల విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని ఆయన హామీ ఇచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గం విద్యాభివృద్ధికి ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఒక మైలురాయిగా నిలవనుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆధునిక వసతులతో కూడిన ఈ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశం లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలలో అధిక దోపిడిని అరికట్టాలి : హేమ జిల్లోజు

హైదరాబాద్, జూన్ 17(ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులు, పుస్తకాల విక్రయాల పేరుతో చేస్తున్న దోపిడీని అరికట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై ఆమె ట్యాంక్ బండ్ పైన గల డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులను చేత పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ విద్యాసంస్థల అధిక దోపిడిని అరికట్టడానికి ప్రభుత్వమే టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటుచేసి చర్యలు తీసుకోవాలన్నారు.




ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్ల కార్డు పట్టు కొని నిరసన తెలుపుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు



ఉప్పర్ పల్లి పాఠశాల వద్ద మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు వై శ్రీధర్, మేకల వనితా రెడ్డి తదితరులు

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

బుద్వేల్, జూన్ 17(ప్రభాత ఉదయం) : వాతావరణ మార్పులను అదిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, మహిళా -మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డిలు అన్నారు. బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పర్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, శ్రీ పోచమ్మ దేవాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. భూ గర్భ జలాలు పెంపొందిం చబడాలన్నారు. మనిషి స్వచ్చమైన ఆక్సిజన్ను పీల్చుకోవాలన్నా, రాబోయే తరాలకు మంచి జీవితం అందజేయాలన్నా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బొక్క బాల్ రెడ్డి, డి.సత్యనారాయణ ముదిరాజ్, కీర్తి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, బండారి బాలక్రిష్ణ, మల్లేశ్ చారితో పాటు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ లోని శ్రీ మాత పోచమ్మ దేవాలయం

## ఈ నెల 20న రాజేంద్రనగర్ శ్రీ మాతా పోచమ్మ దేవాలయం 18వ వార్షికోత్సవ వేడుకలు

బుద్వేల్, జూన్ 17(ప్రభాత ఉదయం) : ఈ నెల 20న ఉదయం 7:30 గంటల నుంచి రాజేం ద్రనగర్ శ్రీ మాతా పోచమ్మ దేవాలయం 18వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 7:30 గంటలకు పంచామృత అభిషేకం, 10 గం టలకు ఓడి బియ్యం కార్యక్రమంతో పాటు కుంకుమార్చన, శ్రీ లలిత సహస్రానామ పారాయణం లు ఉంటాయన్నారు. మద్యాహ్నం అన్నదాన ప్రసాదాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యంలో పూజలు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



# అక్షరకు ఫౌండేషన్ ఆర్థిక చేయూత

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**రాష్ట్ర స్థాయి ర్యాంకర్ అక్షరను అభినందించిన ఫౌండేషన్ సభ్యులు**

వరంగల్ జూన్ 17 (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లాలోని గంట రవికుమార్ ఫౌండేషన్ తరపున పేద విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర గురుకుల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన బావండ్లపల్లి అక్షర ను మంగళవారం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అభినందించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మొదటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అక్షర గురుకుల ప్రవేశ ఫలితాలలో రాష్ట్ర ర్యాంకు సాధించి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించారని అన్నారు. గంట రవికుమార్ ఫౌండేషన్ తరుపున భవిష్యత్తులో అక్షర చదువుకు తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఫౌండేషన్ సభ్యులు సామల వేణు, కందుకూరి విజయ్ కుమార్, కల్వల వాసు, కాళీ రాజు, బోడకుంట్ల శివశంకర్ పాల్గొన్నారు.

## కేంద్రంపై విమర్శలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి సురేఖ దృష్టిపెట్టాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.. రామప్ప కు 73. 74 కోట్లు ఇచ్చిన కేంద్రం వివిధ పథకాల పేరుతో కేంద్రం అనేక నిధులు మంజూరి**



వరంగల్ జూన్ 17, ( ప్రభాత ఉదయం బ్యూరో): రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రంలోని మోదీ సర్కారు కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే రాష్ట్రానికి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు నిధులు ఇచ్చినా రాజకీయ లబ్ధికోసం అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలని దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖకు వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ హితవు పలికారు. సోమవారం మంత్రి సురేఖ మీడియాతో మాట్లాడుతూ కేంద్రంపై చేసిన వ్యాఖ్యలపై మంగళవారం గంట రవికుమార్ తీవ్రంగా స్పందించారు. గోదావరి పుష్కరాల కోసం ఆంధ్రాకు నిధులిచ్చిన కేంద్రం, తెలంగాణకు మాత్రం నిధులివ్వక పక్షపాతం చూపుతోందని చేసిన ఆరోపణలో వాస్తవం లేదన్నారు. కేంద్రం ఎస్ఏఎస్‌సీఐ(స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) స్కీం కింద రాష్ట్రాలకు 50ఏళ్ల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తోందని గంట రవికుమార్ స్పష్టం చేశారు. ఈ నిధులను వాడుకునే అవకాశం రాష్ట్రానికి కూడా ఉందన్న విషయం మంత్రి గుర్తించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్ఏఎస్‌సీఐ, ఓఎఫ్‌సీ(ఆప్టికల్ ఫైబర్ కేబుల్) నెట్‌వర్క్ కింద నిధులు తీసుకుని పర్యాటక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, అనుసంధానం, లాజిస్టిక్స్ తదితర పనులకు వినియోగించుకోవచ్చన్న విషయం మంత్రికి తెలియదా అంటూ ఎద్దేవా చేశారు. ఈ స్కీం కిందే ఆంధ్ర రాష్ట్రం రూ.93కోట్లు నిధులు తెచ్చుకుని గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించినట్టు గంట రవికుమార్ స్పష్టం చేశారు. ఇవేవీ తెలియక కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై సురేఖ విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకుని హుందాగా మాట్లాడాలని హితవు పలికారు. టూరిజం సస్టైనబుల్ సర్క్యూట్ స్కీం పేరుతో ఎస్ఏఎస్‌సీఐ నుంచే రాష్ట్ర ప్రభుత్వం రూ.73.74కోట్లు తీసుకుని రామప్పను అభివృద్ధి చేస్తోందని, ఈ విషయాన్ని మంత్రి గుర్తించుకోవాలని గంట రవికుమార్ పేర్కొన్నారు. సోమసిల్లలో వెల్నెస్, స్పిరిచువల్ రిట్రీట్ నల్లమల పేరుతో మరో రూ.68.10 కోట్లు ఖర్చుపెట్టిన విషయం దేవాదాయశాఖ మంత్రి సురేఖకు తెలియదా అంటూ ఎద్దేవ చేశారు. ఓరుగల్లుకు స్మార్ట్ సిటీ, అమృత్, హృదయ్ పథకాలను అమలు చేస్తున్న విషయం మరవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే, కేఎంసీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, కాజీపేట ఓరాలింగ్ వ్యాగన్ ఫ్యాక్టరీ, రామప్పకు యూనెస్కో, గిరిజన యూనివర్సిటీ ఇలా చెప్పుకుంటూ పోతే కేంద్రం ఇచ్చింది ఎంతో ఉందన్నారు. రాజకీయ పబ్బం కోసమే మంత్రి వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో తన గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతుండడంతో తన రాజకీయ పబ్బం కోసమే మంత్రి సురేఖ కేంద్రంపై అసత్య ప్రచారాలు చేసి లబ్ధిపొందాలని చూస్తోందని రవికుమార్ విమర్శించారు. అయినా ఆమె మాటలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. నమ్మి ఓటేసిన వరంగల్ తూర్పు నియోజకవర్గానికి ఆమె చేసిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. ఇప్పటికైనా తూర్పు అభివృద్ధిపై దృష్టిసారించాలని గంట సూచించారు. లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.



## ఇందిరమ్మ లబ్ధిదారులకు, కమిటీ సభ్యులకు, మేస్త్రీలకు అవగాహన సదస్సు

వరంగల్ జూన్ 17 ( ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు , కమిటీ సభ్యులకు, మేస్త్రిలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నేటికి 3176 ఇండ్లకు మంజూరు పత్రాలు ఇచ్చామని తెలిపారు. మరో 3,000 ఇండ్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి మొరం(మట్టి) సమస్య లేకుండా లబ్ధిదారులు తహసీల్దార్లకు దరఖాస్తు పెట్టి అనుమతి తీసుకొని మొరం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మేస్త్రిలకు అధిక మొత్తంలో ఉపాధి దొరుకుతుందని, వారు లబ్ధిదారులకు ఇబ్బందులకు గురి చేయకుండా లబ్దిదారులకు, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ వెంట వెంటనే విడతల వారీగా బిల్లులు మంజూరు అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజేంద్రనగర్‌కు కేరాఫ్ అడ్రస్‌గా కిద్వాయి కాటేజ్‌లోని అశోక వృక్షం

బుద్వేల్, జూన్ 17(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ నేడు సైన్స్ సిటీ గా దేశంలోనే పేరు గాంచింది. రాజేంద్రనగర్ అనే పేరు రావడానికి భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ 1955 జూలై 4న కిద్వాయి కాటేజ్ లో అశోక వృక్షం నాటడమే ముఖ్య కారణం. 1955 కంటే ముందు రాజేంద్రనగర్ అని నేడు పిలుస్తున్న ప్రాంతాన్ని మధిర అని పిలిచేవారు. ఈ ప్రాంతంలో ఇప్పుడు జీవించి ఉ న్న పెద్దలు కూడా అదే మాట చెబుతుంటారు. అప్పటికే రాజేంద్రనగర్ లో ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మొదటి సారి వచ్చిన తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కిద్వాయి కాటేజ్ లో అశోక వృక్షం (సరాక ఇండీక) నాటి వెళ్లారు. ఆ తర్వాత ఈ ప్రాం తం పేరు మధిర పోయి రాజేంద్రనగర్ అయ్యింది. నేటికి రాజేంద్ర ప్రసాద్ నాటిన అశోక వృక్షం, ఆ వృక్షం వద్ద డాక్టర్ రాజేంద్రప్రసాద్ పేరు అలాగే ఉంది. ఎవరు కిధ్వాయి కాటేజ్ కు వచ్చిన ఆ చెట్టు దగ్గర ఫోటో దిగడం అనవాయితీగా మారి పోయింది.

### నేడు పిక్నిక్ స్పాట్ గా కిద్వాయి కాటేజ్ :

కిద్వాయి కాటేజ్ నిర్మాణం జరిగిన మొదట్లో ఇక్కడ సినిమా షూటింగ్ లు జరిగేవని పెద్దలు చెబుతుంటారు. పచ్చని చెట్లు, పక్షుల కిలకిల రావాలు, ప్రకృతి రమణీయత, రంగురంగుల పూలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి.



కిద్వాయి కాటేజ్

కిద్వాయి కాటేజ్ లో ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 5 గంటల వరకు లంచ్ కార్యక్రమాలు, చిన్న చిన్న ఫంక్షన్ లు పెట్టుకోవడానికి అవకాశం ఉంది.

అందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేసే వారికి రూ. 7,500లు. బయట వ్యక్తులకు రూ. 12వేలు తీసుకుని కిద్వాయి కాటేజ్ లో చిన్న చిన్న కార్యక్రమాలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు.

### ఎంతో అభివృద్ధి చెందిన రాజేంద్రనగర్ :

రాజేంద్రనగర్ లో వ్యవసాయ, వెటర్నరీ విశ్వవిద్యాలయాలు ఉండటంతో పాటు భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) కు చెందిన వరి, చిరుధాన్యాలు, నూనె గింజల పరిశోధన సంస్థలు, మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ, ప్లాంట్ బ్రీడింగ్ జెనెటిక్స్ విభాగానికి చెందిన సంస్థతో పాటు వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కి చెందిన పరిశోధన శిక్షణ సంస్థలు, జాతీయ పోలీస్ అకాడమీ లాంటి ఐపీఎస్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చే సంస్థ తో పాటు నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు కార్యాలయం రాజేంద్రనగర్ లోనే ఉంది. ఒక నాడు మదిర అనే పేరుతో ఉన్న చిన్న కు గ్రామం నేడు ప్రపంచ స్థాయి విద్యా, పరిశోధన సంస్థలకు నిలయంగా మారి సైన్స్ సిటీగా విలసిల్లుతోంది. కారణం ఆ నాడు మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ గడ్డ మీద అడుగుపెట్టడమేనేమో...

అశోక వృక్షం వద్ద పోటోలు దిగుతూ....





మున్సిపల్ కమిషనర్ సైదయ్యకు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు,మాజీ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్

## ఒక్క పనికి ఒక్క శిలాఫలకం ముద్దు

**బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము భరత్ భూషణ్**

కొత్తకోట, జూన్ 17(ప్రభాత ఉదయం)కొత్తకోట పురపాలక సంఘంలో ఒక పనికి రెండేసి శిలాఫలకాలు పెట్టే సంస్కృతికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. 2023 సంవత్సరంలో విడుదలై, భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి, శిలాఫలకాలను బిగించిన పనులకు కూడా ప్రస్తుత శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి మరల తను మంజూరు చేయించినట్లు శిలాఫలకాలను ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ వైనాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ... మున్సిపల్ కమిషనర్ సైదయ్యకు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మరొక మారు ఇలాంటి తప్పుడు పనులు జరగకుండా చూడాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా నాయకులు, జనంపల్లి ఏలియా 227 బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## దోభి కార్మికులకు 8 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 17 (ప్రభాత ఉదయం)తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ధోబి కార్మికులకు 8 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ధోబిలుగా పనిచేస్తున్న కార్మికులకు గత ఎనిమిది నెలల నుండి వేతనాలు విడుదల చేయలేదని అన్నారు. బట్టలు వాష్ చేసినందుకుగాను ప్రతి విద్యార్థినికి 25 రూపాయలు చొప్పున ప్రభుత్వం కేటాయిస్తుందని ఈ విధంగా ఇప్పటి వరకు ఎనిమిది నెలలకు సంబంధించిన డబ్బులు ఇవ్వలేదన్నారు. బట్టలు ఉతకడానికి అవసరమైన సబ్బులను ప్రభుత్వం ఇవ్వదని, కార్మికులే తమ సొంత డబ్బులను ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇచ్చే అతి తక్కువ వేతనంలో కూడా కార్మికులు తమ ఆదాయాన్ని కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్న ధోబి లకు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు లేవన్నారు. ప్రభుత్వం ఇచ్చే అతి తక్కువ వేతనాలను సైతం నెలలు తరబడి పెండింగ్లో పెడితే కార్మికులు ఏ విధంగా జీవనం గడపాలని ప్రశ్నించారు. కావున పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి, ధోబిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, కార్మికులు వీరేష్, పల్లవి వెంకటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుంది :ఎమ్మెల్యే జీఎంఆర్

**చిన్నారులను విధిగా అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి**

కొత్తకోట, జూన్ 17(ప్రభాత ఉదయం) పేదల పిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తుందని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ అన్నారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని దండు గడ్డ కాలనీలోని అంగన్వాడి వద్ద రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు, పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన అమ్మ మాట-అంగన్‌వాడీ బాట, ఎగ్ బిర్యానీ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు ప్రోటీన్ తో కూడిన పౌష్టికాహారం అందించేందుకు వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ ఇచ్చే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు, ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, పిల్లలతో చేసిన ఎమ్మెల్యే జియంఆర్ కలిసి భోజనం చేశారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో భవనాలు పూర్తిస్థాయిలో నిర్మిస్తాం: ఎమ్మెల్యే జిఎంఆర్







కొత్తకోట, జూన్ 17(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ ను ప్రారంభించి అనంతరం గర్ల్స్ హై స్కూల్ పాఠశాల భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని అన్నారు, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గంలో కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్ భవనం శిథిలావస్థకు చేరి చెట్టు కింద, వరండాలో తరగతి గదులను నిర్వహిస్తుంటే... ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా తాను గర్ల్స్ హైస్కూల్ ను పరిశీలించి, సమస్యను ప్రభుత్వం దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన గత ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే స్పందించలేదని పేర్కొన్నారు. గర్ల్స్ హైస్కూల్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నూతన పాఠశాల భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీ మేరకు 1 కోటి 50 లక్షల రూపాయలతో నేడు పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, 8 నెలలు లేదా సంవత్సర కాలంలో పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలియజేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థను గాలికి వదిలేయడంతో రాష్ట్రవ్యాప్తంగా 6000 ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని, టీచర్ల నియామకాలను చేపట్టలేదని గత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యపై దృష్టి పెట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో 700 కోట్ల రూపాయలు వెచ్చించి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించిందన్నారు.అదేవిధంగా నియోజకవర్గం లో చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ను, చిన్న చింతకుంట మండలం కేంద్రంలో జూనియర్ కాలేజ్ ను ఏర్పాటు చేశామన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా స్కూల్ ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలు అందజేశామని, రాష్ట్రవ్యాప్తంగా 11,062 టీచర్ల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు.

# ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 17(ప్రభాత ఉదయం)ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. హైదరబాద్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (అర్ జె డి) విజయలక్ష్మి మంగళవారం గద్వాల విచ్చేసిన సందర్భంగా బీఆర్ఎస్వి ,యు ఎస్ ఫ్ ఐ, పిడిఎస్ యు నడిగడ్డ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బుక్ స్టాల్స్ ఏర్పాటు చేసుకొని ఇష్టం వచ్చినట్లు పుస్తకాల విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కి పాఠశాల విద్యార్థులను చదువు పేరుతో బుక్ స్టాల్ పేరుతో బేరసారాలు నడుపుతున్నారన్నారు. పలు పాఠశాలలు వారికి అనుకూలమైన బుక్ స్టాల్ లో మాత్రమే తీసుకోవాలని విద్యార్థుల మీద ఒత్తిడి తీసుకుని వస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేద మరియు మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఇవ్వాలని నిబంధనలు పాటించకుండా విద్యార్థులును మోసం చేస్తున్నారని విమర్శించారు. గుర్తింపు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ స్కూల్స్ ను రద్దు చేయాలి అని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలనీ, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనీ కోరారు. ప్రభుత్వం ఇచ్చిన అనేక జీవోలను తుంగలో తొక్కుతూ యదేచ్ఛగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని, అనేకసార్లు గద్వాల జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను తొక్కుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని, వాటిపై తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి గద్వాల అధ్యక్షుడు మాజ్ మరియు యు ఎస్ ఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి, పిడిఎస్ యు నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అకేపోగు రాజు,కుమార్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



## బిజెపి పాలనపై రచ్చబండ కార్యక్రమం

కేటిదొడ్డి,జూన్17(ప్రభాత ఉదయం) ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కేటీదొడ్డి మండల కేంద్రంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ధరూర్ కిష్టన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచ దేశాలకు భారత సైన్యం పవర్‌ను చూపించారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇచ్చింది కమలం పార్టీయేనని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం, ప్రధానమంత్రి సడక్ యోజన కింద ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, ఉపాధి హామీ పథకం కింద ప్రతి పల్లెలో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు, విద్యుత్ లైట్లు హైమాస్ లైట్లు ఏర్పాటు చేసిన ఘనత మోదీ అని అన్నారు. రూ.81 కోట్లకు పైగా లబ్ధిదారులకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచితరేషన్ పంపిణీ, ప్రధానమంత్రి కిసాన్ సామాన్ నిధి ద్వారా రైతులకు ఆరువేల వార్షిక సహాయం రూ. 3.7 లక్షల కోట్ల పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేసి తమ సత్తా చాటాలని అన్నారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి శ్రీపాదరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు అనిమిరెడ్డి, మైలగడ్డ రాములు, సూర్యకాంత్ రెడ్డి, మునెప్ప, దేవేందర్ రెడ్డి, గంగనపల్లి జయన్న, వీరేష్, వచనాయక్, మాజీ ఎంపిటిసి రంగప్ప,రంగాపురం కృష్ణ ,కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 17(ప్రభాత ఉదయం)ధరూర్ మండలం జాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలనందు మంగళవారం డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓఆర్ఎస్ పాకెట్లు అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. రేవతి మాట్లాడుతూ... విద్యార్థులు అందరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజనం చేసేటప్పుడు చేతులు పరిశుభ్రం కడుక్కోవడం తప్పనిసరిగా చేయ్యాలి అని, వేడి పదార్థాలు తినాలి అని, పండ్లు తినేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త పావని, అంగన్వాడీ టీచర్ సత్యమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 17(ప్రభాత ఉదయం)జిల్లాలో సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో చేపట్టిన సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ, స్లాట్ బుకింగ్ విధానం,పెండింగ్ దరఖాస్తుల వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విభాగాల వారీగా చేపట్టిన పనులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది స్లాట్‌లు బుక్ చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను ఎంత మేరకు క్లియర్ చేస్తున్నారని అడిగే వివరాలు తెలుసుకున్నారు. మౌలిక వసతులు, మానవవనరుల అంశాలను వివరణాత్మకంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలనే దృక్పథంతో సదరం స్లాట్‌ల సంఖ్యను మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలని అన్నారు. అల్పదృష్టి, వినికిడి లోపం తదితర దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. వచ్చిన దరఖాస్తుల వివరాలను డిజిటల్‌గా నమోదు చేయాలని సూచించారు. వచ్చే నెలలో మెగా క్యాంప్ నిర్వహించి పెండింగ్ దరకాస్తులను పూర్తిగా క్లియర్ చేయాలన్నారు. ఆయా దరఖాస్తుల క్లియరెన్స్ ప్రక్రియలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో సి.టీ స్కాన్ సేవలు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్, వైద్య సిబ్బంది,ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో 1,06,297 మంది రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు




వరంగల్ జూన్ 17 (ప్రభాత ఉదయం బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలం సంబంధించి రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేసింది .వరంగల్ జిల్లాలో ఒక లక్ష 6, 297 మంది రైతులకు రూపాయలు 59 లక్షల 58, 12 ,47 జమ అయ్యాయి. రైతుల ఖాతా లో రైతు భరోసా నిధులు జామ కావడంతో అన్నదాతలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. రోహిణి కార్తి వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రభుత్వం కొండంత భరోసా ఇచ్చిందని అన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608

### నేడు రాజేంద్రనగర్, గగన్ పహాడ్, కిస్మత్ పూర్, షాపూర్‌లలో

# విద్యుత్ సరఫరా అంతరాయం



రాజేంద్రనగర్/బండ్లగూడ/కిస్మత్పూర్, జూన్ 17(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలోని ఐసిఎం విద్యుత్ ఫీడర్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు రాజేంద్రనగర్ ప్రధాన రహదారి, సహకార నిర్మాణ సంస్థ (ఐ సి ఎం) కార్యాలయాలు, రాజేంద్రనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ప్రధాన రహదారి, బుద్వేల్ పరిసర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇంజనీర్ పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఎంత రాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**గగన్ పహాడ్ లో...**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలోని త్రిషాల విద్యుత్ ఫీడర్ పరిధి లో గల ప్రాంతాలైన త్రిశల విల్లాస్, అపర్ణ త్రిలోక్ లలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు, పద్మశాలి పురం విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పద్మశాలిపురం, ఆపో్క కాలనీ, మధుబన్ కాలనీ, టి ఎన్జీవోస్ కాలనీ ప్రాంతాలలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్ 1,2, సివిల్ విల్లాస్, పూజా విల్లాస్, రాక్ చర్చ్, కీర్తి విల్లాస్, కిస్మత్పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు కిస్మత్పూర్ విలేజ్, రాఘవేంద్ర కాలనీ, శివ సాయి కాలనీ, బాబమ్మ కాలనీ, మైత్రి కాలనీ, వినాయక నగర్, మారుతి కాలనీ, ఎస్సీ బస్తి, శ్రీకృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విల్లాస్, ఓనేఎక్స్ విల్లాస్, గృహ శిల్పి, గిరిదారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్, ఎల్వి ప్రసాద్ విద్యుత్ లీడర్ పరిధిలో నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కే టి టి కాలనీ, శ్రీ బాలాజీ ఎంక్లేవ్, రాజా క్షేత్ర, గిరి దారి, గిరిదారి విస్టా, దర్గా కలిస్తాన్, ఎల్వి ప్రసాద్, కీర్త విల్లాస్, నమః మ్యాప్ ఫర్ కన్స్ట్రక్షన్ 80 యార్డ్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ లో**

హిమాయత్‌సాగర్ సెక్షన్లో విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటానికి ,ఇతర నిర్వహణ పనుల కోసం ఇబ్రహీం బాగ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 09:30 గంటల నుండి 12:30 గంటల వరకు పి అండ్ టి కాలనీలో భాగం %ూ,దీ,జ,ఐ% ప్రత్యేక బ్లాక్‌లు, విశ్వాస్ నగర్, మాపుల్ టౌన్, పెద్ద మంగళారం విద్యుత్ ఫీడర్ పరిధిలో 09:30 గంటల నుండి. 11:30 గంటల వరకు హీరా కాలనీ, సన్ సిటీ మెయిన్ రోడ్, సిఆర్ కన్వెన్షన్, భాగ్యనగర్ ఓల్డ్ కాలనీ, కపిల్ నగర్ ప్రాంతాలు, పి అండ్ టీ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం14:30 గంటల నుండి 17:30 గంటల వరకు పి అండ్ టి కాలనీ ఎ, బి, సి, డి , స్పెషల్ బ్లాక్స్, కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

**షాపూర్ సెక్షన్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం ఉదయం 10.00 గంటల నుండి 13.00 గంటల వరకు శంకరాపురం, జిమ్స్ విద్యుత్ ఫీడర్ల , శంకరాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.00 నుండి 5.00 వరకు ఉదయం తొండు పల్లి ఇందిరమ్మ కాలనీ,భగీరథ కాలనీ, సుబహాసన గ్రీన్, ఓంకార్ క్యారియర్స్, కనక్ ఫ్యాక్టరీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతర్యామంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఏ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు కోరారు.



## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో త్వరితగతిన సత్వర న్యాయం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ, జూన్ 17 (ప్రభాత ఉదయం): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో. ఎస్సీ,ఎస్టీలపై దాడులు, అత్యాచార ఘటనలకు సంబంధించిన జిల్లా స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్,కమిటీ చైర్మన్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు. ముందుగా ఎస్సి,ఎస్టి కేసుల కేసుల గురించి, వాటి పరిష్కార తీరు పైన కమిటీ సభ్యులు చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సి,ఎస్టి కేసుల ను త్వరగా పరిష్కరించడం తో పాటు వచ్చిన బడ్జెట్ ప్రకారం పెండింగ్ లేకుండ బాధితులకు నష్ట పరిహారం చెల్లిస్తున్నామన్నారు. జిల్లా లో జరుగుతున్న సివిల్ రైట్స్ డే కార్యక్రమం లో కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఎస్సి సబ్ క్యాటగిరి బిల్ గురించి సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జూన్ నెల 15 నుండి జులై నెల 15 వ తేదీ వరకు జిల్లా లో ఎంపిక చేసిన 9 గ్రామ పంచాయతీ లలో గిరిజనుల సమస్య ల పైన ప్రధానమంత్రి అభ జన్ భగీదారి అభయాన్ కార్యక్రమం జరుగుతుందని.. ఇందులో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, కిసాన్ క్రెడిట్ కార్డు మొదలగు అవసరాలు ఉన్న గిరిజనులు దరఖాస్తులు ఇవ్వవచ్చని.. ఈ అంశాన్ని క్షేత్ర స్థాయి వరకు తీసుకెళ్లిసిందిగా కలెక్టర్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సమావేశం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,ఏసీపీలు,డిఎస్డిఓ.డాక్టర్ విక్రమ్, డిపిఓ స్వరూప, జిల్లా మత్స్యశాఖ అధికారి రానా ప్రతాప్, డిఈఓ భోజన్న, ఈడి ఎస్సి కార్పొరేషన్ మాధవి లత, కమిటి మెంబెర్ లు రాగల్ల ఉపేందర్,సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా నిధులు జమ

**రైతన్నకి భరోసా కల్పించిన ప్రభుత్వం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ, జూన్ 17 (ప్రభాత ఉదయం): చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రైతుభరోసా పథకం లో భాగంగా పంట పెట్టుబడి సాయం అందిస్తున్న దని. ఇందులో భాగంగా వానాకాలం 2025 కి సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో ఇప్పటివరకు 1,35,602 మంది రైతులకి 106.08 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు కాతా లో జమ చేయడం జరిగిందని మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు. జనగామ జిల్లాలో 1,98,072 మంది రైతులకి గాను 240.22 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా.. 1,83,907 (232.83కోట్లు) మంది రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందన్నారు. అందులో 1,66,264 మంది రైతులకి గాను 176.83 కోట్లు నగదు బదిలీ కొరకు ట్రెజరి నందు రాష్ట్ర ప్రభుత్వం బిల్స్ రూపం లో సబ్మిట్ చేయడం జరిగిందని ఇప్పటివరకు 1,35,602 మంది రైతులకి 106.08 కోట్లు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని.. మిగతా వారికి కూడా అతి త్వరగా వారి ఖాతా లో జమ అవుతాయన్నారు కాగా.. ఇచ్చిన మాటకి కట్టుబడి ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని అందించినందుకు జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది






టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సలీం పాషా జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న జర్నలిస్టులు .. చిన్నారులకు బుక్స్ అందజేసిన సలీం పాష

## ఇష్టపడి చదవండి.....లక్ష్యం చేరుకొండి:

**టీయూడబ్ల్యూజె రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం డి సలీమ్ పాషా**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17(ప్రభాత ఉదయం) చిన్నారులు ఇష్టపడి చదవండి.....లక్ష్యం చేరుకొండని టీయూడబ్ల్యూజె రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం డి సలీమ్ పాషా చిన్నారులకు సూచించారు. మంగళవారం శంకర్ పల్లి ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రయివేటు కన్నా ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు అత్యంత నిష్ణాతులు ఉంటారని అన్నారు.నేడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రయివేటు వారి కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతలు ముందుకు రావాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు సౌకర్యాల కల్పనలో తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలన్నారు.ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించిన రంగారెడ్డి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సలీమ్ పాషా కు ఉపాధ్యాయులు ధన్యవాదాలు అర్షియా, సాలెహ బేగం ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి జిలానీ,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నాయకులు ప్రణయ్ ముదిరాజ్,నరేశ్,శ్రీనివాస్, మహేందర్, వరుణ్,యాసిన్, జయరాం,ఫారూఖ్,అసద్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా జన్మదిన వేడుకలు.**

రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు ఎండి సలీమ్ పాషా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి..జిల్లాలోని పలు నియోజకవర్గాల జర్నలిస్టుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.




మహాత్మా జ్యోతిరావు పూలే భవన్‌లో వినతిపత్రం చూపిస్తున్న మైలార్దేవ్పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

## కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో వసతులు పెంచాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



కేంద్రమంత్రి జయంత్ చౌదరి కి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 17 (ప్రభాత ఉదయం) కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, నైపుణ్య అభివృద్ధి వ్యవస్థాపకత మంత్రి జయంత్ చౌదరి ని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్కాజ్ గిరి నియోజకవర్గానికి సంబంధించిన కీలకమైన విద్యా ప్రాధాన్యతలను కేంద్ర మంత్రి చర్చించారు మల్కాజ్‌గిరి నియోజక వర్గం లో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని వాజ్‌పేయి నగర్‌లోని డిగ్రీ కళాశాలలో RUSA (Rashtriya Uchchatar Shiksha Abhiyan) పథకాన్ని అమలు చేయాలని ఈ పథకం వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన రెసిడెన్షియల్ విద్యను అందించడానికి ఉద్దేశించబడింది. అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు వినూత్న బోధనా పద్ధతులతో మోడల్ పాఠశాలలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్న PMSHRI (Prime Ministers Schools for Rising India) పథకం కింద మల్కాజ్‌గిరిలోని అన్ని అర్హత కలిగిన పాఠశాలలను చేర్చాలని కోరారు.మల్కాజ్‌గిరి యువతకు విద్యా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నానని. అల్వాల్ లోని ఐటిఐ కళాశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించి సాంకేతిక విద్యను (స్కిల్ డెవలప్మెంట్) బలోపేతం చేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పై విషయాలన్నీ కేంద్ర మంత్రి జయంత్ చౌదరి తో చర్చించారు. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని సాధించాలి

**స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి**



జనగామ, జూన్ 17 (ప్రభాత ఉదయం): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్ షిప్ కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్లు అని, నియోజక వర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషిచేయాలని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అధికారులను కోరారు. మంగళవారం జనగామ కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని అదనపు కలెక్టర్ లు పింకేశ్ కుమార్(స్థానిక సంస్థలు), రోహిత్ సింగ్ (రెవెన్యూ), జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ లతో కలిసి సంబంధిత అధికారులతో శాసనసభ్యులు కడియం శ్రీహరి సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇండ్ల ప్రగతిని సమీక్షించారు. అలాగే రెండవ విడతగా ఐదు మండలాలలో ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు అందజేయగా ఇండ్లకు మార్కింగ్ వేగవంతంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఇండ్ల నిర్మాణాలలో అధికారులు లబ్ధిదారుని కి అండగా ఉంటూ వెన్నంటి ప్రోత్సహిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిలో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయిస్తామని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ నిర్మాణాలలో వచ్చే సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తారన్నారు లబ్దిదారులతో నేరుగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తెలియజేస్తూ సాధ్యమైనంత వరకు ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా సహకరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇది రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రతి రోజు ఉదయం , సాయంత్రం గ్రామాలలోని గ్రామ పంచాయతీ లో సమావేశాలు నిర్వహించామని అధికారులను ఆదేశించారు. ప్రగతి సాధించని ఇండ్ల పురోగతి పై దృష్టి పెట్టి, కొంత సమయం ఇస్తూ, అవసరమైతే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఇల్లు త్వరితగతిన నిర్మించుకునే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డి.ఎస్. వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, హనుమంత నాయక్, హౌసింగ్ పిడి మాతృ నాయక్, డి.ఈ.చంద్ర శేఖర్, హౌసింగ్ ఏ.ఈ.లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గజమాలతో సన్మానిస్తున్న అభిమానులు.. మాజీ సీఎం కేసీఆర్ తో ఎమ్మెల్యే మర్రి..

## తన జన్మదినం సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ ఆశీర్వాదాలు తీసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 17 (ప్రభాత ఉదయం) మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ అధినేత గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని ఎర్రవల్లి లోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కెసిఆర్ ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డిని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉన్నత స్థానాలు అవరోధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశు రాం రెడ్డి, రావుల అంజయ్య జేఏసీ వెంకన్న, మురుగేష్, మాజీ కాంటోన్మెంట్ బోర్డ్ మెంబర్,పాండు యాదవ్,లడ్డు నరేందర్ రెడ్డి, వంగ రాజేశ్వర్ రెడ్డి,డోలి రమేష్, ఉస్మాన్, ఉపేందర్, హేమంత్ పటేల్, వంశీ, రాజశేఖర్, అరుణ్ రావు, జెకె సాయి గౌడ్, నర్సింగ్ రావు, నిఖిల్ రెడ్డి మర్రి శ్రీను బాచి ,బాబు, వెంకటేష్ కృష్ణ,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ముష్కిన్ చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ**



రాజేంద్రనగర్,జూన్17(ప్రభాత ఉదయం) మణికొండ మున్సిపాలిటి పుప్పాలగూడ పరిధిలో ముష్కిన్ చెరువు కుచించుకుపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు.రోజురోజుకు చెరువు కుచించుకుపోతుందని వ్యాఖ్యానించారు. హైడ్రా,హెచ్ఎండిఏ వారు చేపట్టిన ముష్కిన్ చెరువు అభివృద్ధి పనులను మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముష్కిన్ చెరువు ఒకప్పుడు సర్వే నెంబర్ 376,255,257,258,259,260ల ప్రకారం 52 ఎకరాలు ఉండాల్సిన చెరువు అన్యాక్రాంతమై 12 ఎకరాలకు కుచించుకుపోయిందని స్థానికులు వివరించారు.ఈ విషయమై మూడు నెలల క్రితం పర్యటించినప్పుడు చెరువును కాపాడాలని,దీన్ని అభివృద్ధి చేసి ప్రజలకు పర్యాటక ప్రాంతంగా అందుబాటులోకి తీసుకురావాలని కోరామన్నారు.ప్రస్తుతం సర్వే నెంబర్ 259లో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ బండు నిర్మించి అభివృద్ధి చేస్తున్నారని,ఈ బండ్ కడుతున్న కారణంగా సహజ నీటి ప్రవాహానికి అడ్డుకట్టగా మారే ప్రమాదం ఉందన్నారు.ఈ బండ్ ఆనుకొని వర్షపు నీరు పారడానికి కాలువ తవ్వుతున్న దృశ్యాలు కనపడ్డాయన్నారు.ఈ కాలువ ద్వారా వర్షపునీరు కన్నా రాబోయే కాలంలో ఆ పక్కనే చిన్న మురికి కాలువ ద్వారా ప్రవహిస్తున్న మురుగు నీరు పొంగి ఈ కాలువలో ప్రవేశించి రాబోయే కాలం ముష్కిన్ చెరువు మొత్తం మురుగు నీరు నిండే అవకాశం ఉందన్నారు.చుట్టు పక్కల నుంచి ప్రవహించే మురుగు నీరుకు సరియైన వ్యవస్థ నిర్మించకుండా వదిలేస్తే ఆ మురుగు నీరు మొత్తం ముష్టి చెరువును ముంచెత్తే అవకాశం ఉందన్నారు.చుట్టుపక్కల తుమ్మ చెట్లు పెరిగిన కారణంగా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపుతున్నారని,వారిని నివారించడానికి వెళ్ళినప్పుడు వారు స్థానికుల మీద,ఇప్పుడు అభివృద్ధి పనులు చూస్తున్న సూపర్వైజర్ల మీద దాడి చేయబోయినట్టు తెలిసిందన్నారు.గతంలో సైతం ఈ అసాంఘిక కార్యక్రమాల గురించి,అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రం గురించి అధికారులు దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఏ రకమైన చర్యలు చేపట్టకపోవడం,అసాంఘిక కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని ఇచ్చినట్టు ఉందన్నారు.హాల్ మార్క్ విసినియా అపార్ట్మెంట్స్ ఎదురు గుండా ఉన్న రెడీమిక్స్ ప్లాంట్ ను హైకోర్టు మూసి వేయమని ఒక నెలన్నర క్రితం తీర్పు ఇచ్చినప్పటికీ ఆ రెడీమిక్స్ ప్లాంట్ ముందు ఉన్న రోడ్డును వారు ధ్వంసం చేసిన దానికి వారిపై మణికొండ మున్సిపాలిటీ వారు ఏ రకమైన చర్యలు చేపట్టకపోవడం,ఆ రోడ్డును పునర్నిర్మించకపోవడం వారి పరిపాలన తీరును తెలియజేస్తుందన్నారు.కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న మురుగునీటి వ్యవస్థ,అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టడం,రోడ్డును పునర్నిర్మించాలన్నారు.అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ్ రావు,గోరుకంటి విఠల్,సంగం శ్రీకాంత్,బొడ్డు శ్రీధర్,షేక్ ఆరీఫ్,యాలాల కిరణ్,జై రామ్,సుమనళిని,బాబురావు,కందాడ ప్రవీణ్ కుమార్,చెరుకూరి బాలాజీ,రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

